సాక్షి

అల్లూరి సీతారామరాజు జిల్లా

శనివారం । 25 । మార్చి । 2023



వైఎస్సార్ ఆసరాతో భరోసా

వైఎస్సార్ ఆసరా మూడో విడత సొమ్ము ఖాతాల్లో జమ కావడంతో డ్వాక్రా సంఘ మహిళల్లో ఆనందం నెలకొంది. 8లో



250 మందికి రక్తపరీక్షలు

ఏడుగురాళ్లపల్లి, పేగ పంచాయతీలకు చెందిన 250 మందికి రక్తపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. 8లో



విశాఖకు జి-20 శోభ

జి-20 సదస్సుకు విశాఖ నగరం ముస్తాబు అవుతోంది. విదేశీ ప్రతినిధులను ఆకట్టుకునేలా సుందరంగా తీర్చిదిద్దుతున్నారు.

రంజాన్ వేళలు

	ఇఫ్తార్ (శని)	సహర్ (ఆది)
అరకు/పాడేరు	6-09	4-42
రంపచోడవరం	6-25	4-45

కాఫీ రైతుకు ఊరట

- రికార్డుస్థాయిలో ధర చెల్లించిన జీసీసీ
- తగ్గిన దళారుల ప్రభావం
- లక్ష్యానికి మించి కొనుగోలుకు కసరత్తు

సాక్షి,పాడేరు: ఏజెన్సీలో కాఫీ గింజలను గిరిజన సహకార సంస్థ రికార్డుస్థాయి ధరకు కొనుగోలు చేస్తుండటంతో గిరి రైతులకు ఊరట లభించింది. జిల్లాలో కాఫీ సాగు విస్తీర్ణం 1.56 ఎకరాల విస్తీర్ణం కాగా ఫలసాయం ఇచ్చే తోటలు 96 వేల ఎకరాల్లో ఉన్నాయి. సరాసరి దిగుబడి 6 నుంచి 7 వేల టన్నులు వస్తోంది.

సీజన్ ప్రారంభం నుంచి..

సీజన్ ప్రారంభంలోనే జీసీసీ యాజమాన్యం పాచ్‌మెంట్ కిలో రూ.270, చెర్రీ రకాన్ని కిలో రూ.135 చొప్పున ధర ప్రకటించడంతో దళారులు, వ్యాపారుల అంచనాలు తారుమారయ్యాయి. జీసీసీ అధికారులు, సిబ్బంది నేరుగా గ్రామాలకు వెళ్లి కొనుగోలు చేయడం ఊరటనిచ్చింది. గిరిజన సహకార సంస్థ గత నెలలో కాఫీ పాచ్‌మెంట్‌కు కిలో రూ.285, చెర్రీ రకాన్ని కిలో రూ.145కు పెంచింది.

- పాడేరు, చింతపల్లి డివిజన్లలో 4,904 క్వింటాళ్ల పాచ్‌మెంట్, 4,965 క్వింటాళ్ల చెర్రీ రకాన్ని జీసీసీ కొనుగోలు చేస్తుండటంతో గిరిజన రైతులకు ఎంతో మేలు చేసింది. నగదు చెల్లింపులను కూడా జీసీసీ పారదర్శకంగానే చేపట్టింది.రైతుల బ్యాంక్ ఖాతాల్లో నేరుగా జమ చేసింది. పోటీతత్వంతో కొనుగోలు చేయడంతో రైతుల నుంచి సంతోషం వ్యక్తమవుతోంది.

సాగు విస్తీర్ణం	: 1.56 లక్షల ఎకరాలు
ఫలసాయం ఇచ్చేది	: 96 వేల ఎకరాలు
సరాసరి దిగుబడి	: 6 నుంచి 7 వేల టన్నులు
జీసీసీ లక్ష్యం	: 15 వేల క్వింటాళ్లు
ఇప్పటివరకు కొనుగోలు	: 9,869 క్వింటాళ్లు



గ్రామాలకు వెళ్లి కాఫీ గింజలను కొనుగోలు చేస్తున్న జీసీసీ అధికారులు, (ఇన్‌సెట్) పాచ్‌మెంట్ కాఫీ గింజలు

లాభాలు పొందాం



జీసీసీ కాఫీ గింజలను అధిక ధరతో కొనుగోలు చేయని పక్షంలో తీవ్రంగా నష్టపోయేవాళ్లం. జీసీసీ నేరుగా గ్రామాల్లో కిలో రూ.270తో పాచ్‌మెంట్ కొనుగోలు చేసింది. మా గ్రామంలో రైతులమంతా జీసీసీకే కాఫీ గింజలను అమ్ముకుని మంచి లాభాలు పొందాం.

– కొర్రా కొండబాబు, కాఫీ రైతు, వంతాడపల్లి, పాడేరు మండలం

కాఫీ రైతులకు న్యాయం



కాఫీ వ్యాపారం సీజన్ ప్రారంభంలోనే తమ జీసీసీ యాజమాన్యం రికార్డు స్థాయిలో గిట్టుబాటు ధరను ప్రకటించింది. దళారి వ్యాపారుల తూకం, ధరల మోసాల నుంచి కాఫీ రైతులను కాపాడేందుకు అధిక ధరలు ఎంతో దోహదపడ్డాయి. లక్ష్యానికి మించి కొనుగోలు జీసీసీ కొనుగోలు చేస్తుంది.

– కురుసా పార్వతమ్మ, జీసీసీ డీఎం, పాడేరు

న్యూస్‌రీల్

కేంద్ర బృందం బొర్రా గుహలు సందర్శన



బొర్రాగుహల వద్ద థింసా నృత్య బృందంతో కేంద్ర బృందం సభ్యులు

అనంతగిరి: మన్యంలోని జాతీయ ఉపాధిహామీ పథకంలో జరిగిన పనులకు సంబంధించిన పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర అడిట్ కన్సల్టెంట్ మినిస్ట్రీ ఆఫ్ రూరల్ డెవలప్‌మెంట్ బృందం సభ్యులు మండలంలో శుక్రవారం పర్యటించారు. హెచ్‌కే ముఖర్జీ నేతృత్వంలో వచ్చిన బృందం సభ్యులకు డ్వామా పీడీ రమేష్‌రామన్, ఎంపీడీవో కుమార్ ఘనస్వాగతం పలికారు. అనంతరం వారు బొర్రాగుహలను తిలకించారు. అక్కడి నుంచి అరకువ్యాలీ వెళ్లారు.

కునుకూరు హెచ్‌ఎం గుండెపోటుతో మృతి



సత్తిబాబు (ఫైల్)

కొయ్యూరు: మండలంలో బూదరాళ్ల పంచాయతీ కునుకూరు మండల పరిషత్ పాఠశాల హెచ్‌ఎం పాతర సత్తిబాబు (46) గుండెనొప్పితో శుక్రవారం స్వగ్రామంలో ఇంటి వద్దనే మృతి చెందారు. గుండెనొప్పితో తీవ్ర అస్వస్థతకు గురైన ఆయనను 108లో ఆస్పత్రికి తరలించేందుకు కుటుంబ సభ్యులు ప్రయత్నించారు. అప్పటికే ఆయన మృతి చెందారు. ఆయనకు భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఆయన మరణవార్త తెలిసిన వెంటనే ఎంపీపీ బడుగు రమేష్, వైస్ ఎంపీపీ అంబటి నూకాలు, చీడిపాలెం సర్పంచ్ ఎస్ సోమన్నదొర, రాజేంద్రపాలెం సర్పంచ్ పి సింహాచలం (సింహాద్రి) కుటుంబాన్ని పరామర్శించారు. ఎంఈవో బోడంనాయుడు సంతాపం తెలిపారు.

రైతుల డాక్యుమెంట్లు పరిశీలన



రైతుల డాక్యుమెంట్లను పరిశీలిస్తున్న సబ్‌కలెక్టర్ శుభం బన్సల్

చింతూరు: భద్రాచలం నుంచి చట్టి వరకు జరుగుతున్న జాతీయ రహదారి-30 విస్తరణ పనుల్లో భాగంగా భూములు కోల్పోతున్న రైతులకు సంబంధించి డాక్యుమెంట్లను రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం బన్సాల్ శుక్రవారం చింతూరు ఐటీడీఏ కార్యాలయంలో పరిశీలించారు. విస్తరణలో భాగంగా చింతూరు మండలంలో సరివెల, సింగన్నగూడెం, గంగన్నమెట్ట, ఏడుగురాళ్లపల్లి గ్రామాల్లో 33 మంది రైతులకు చెందిన భూములు కోల్పోతున్నారు. వారికి నష్టపరిహారం అందించేందుకు గాను రైతులకు సంబంధించిన భూముల ఆధారాలు పరిశీలించిన సబ్ కలెక్టర్ 14 మంది ఆధారాలు సరిగ్గా ఉన్నట్టు నిర్ధారించారు. మిగతా 19 మంది తమ భూముల డాక్యుమెంట్లను పక్కా ఆధారాలతో తహసీల్దార్ కార్యాలయంలో సమర్పించాలని ఆదేశించారు. అనంతరం ఆయన ఏడుగురాళ్లపల్లిలో రైతుల భూములను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ సాయికృష్ణ, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల తనిఖీ



పరీక్ష రాస్తున్న విద్యార్థులను పరిశీలిస్తున్న ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ

సాక్షి,పాడేరు: మాస్‌కాపీయింగ్ జరగకుండా చర్యలు తీసుకోవాలని ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ ఆదేశించారు. శుక్రవారం ఆయన స్థానిక ఏపీఆర్‌లో ఇంటర్ పరీక్ష కేంద్రంలో తనిఖీలు నిర్వహించారు. పరీక్షా కేంద్రం పర్యవేక్షకురాలు పద్మకుమారి, ఇతర ఇన్విజిలేటర్లకు ఆమె సూచనలు చేశారు.

త్వరితగతిన వంతెన నిర్మాణం



చింతలపూడిలో వంతెన పనులు పరిశీలిస్తున్న పీవో సూరజ్ గనోరే



పీఎం కోటలో బహుమతులు పంపిణీ చేస్తున్న పీవో సూరజ్‌గనోరే

- రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే

వై రామవరం/మారేడేమిల్లి: ఏజెన్సీలోని కాలువలపై కొత్తగా మంజూరైన వంతెనల పనులు త్వరితగతిన పూర్తి చేయాలని రంపచోడవరం ఐటీడీఏ పీవో సూరజ్ గనోరే ఆదేశించారు. వై రామవరం మండలం చింతలపూడి పంచాయతీలోని బంగారు బందలు కాలువపై నిర్మిస్తున్న వంతెన పనులను శుక్రవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ బంగారు బందలు కాలువపై వంతెన పూర్తయితే వర్షాకాలంలో రాకపోకలకు ఇబ్బంది లేకుండా ఉంటుందన్నారు. అనంతరం చింతలపూడి గ్రామసచివాలయాన్ని ఆయన పరిశీలించారు. గ్రామసచివాలయం ద్వారా అందిస్తున్న సేవలను ఆయన తెలుసుకున్నారు. మారేడుమిల్లి మండలం పందిరిమామిడి కోటలో ఉగాది పురస్కరించుకుని నిర్వహించిన వాలీబాల్ టోర్నమెంట్ విజేతలకు బహుమతులు, ధ్రువపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏజెన్సీలో క్రీడలను ప్రోత్సహించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. మారేడుమిల్లి మండలంలో మారుమూల గ్రామమైన బంద ఆశ్రమ పాఠశాలను పీవో పరిశీలించారు. మెనూ ప్రకారం ఆహార పదార్థాలు అందించాలని సూచించారు.

సకాలంలో సిలబస్ పూర్తిచేసి పరీక్షలకు సిద్ధం చేయాలని ఆదేశించారు. చింతలపూడి సర్పంచ్ పల్లాల సన్యాసమ్మ, ఎంపీటీసీ ముల్ల జోగిరెడ్డి, వైస్ సర్పంచ్ పల్లాల లచ్చిరెడ్డి, ఈవోపీఆర్డీ మూర్తి పాల్గొన్నారు.

ఘనంగా ప్రపంచ చిరుధాన్యాల మహోత్సవం

సాక్షి,పాడేరు: స్థానిక ఐటీడీఏ కాఫీ అతిథి గృహంలో శుక్రవారం ప్రపంచ చిరుధాన్యాల మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వెలుగు ఆధ్వర్యంలో పలు డ్వాక్రా సంఘాలకు చెందిన మహిళలు తయారుచేసి ఇక్కడ ప్రదర్శించిన చిరుధాన్యాల వంటకాలను జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్, ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ, సబ్‌కలెక్టర్ అభిషేక్ రుచి చేశారు. ఈ సందర్భంగా పీవో మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా చిరుధాన్యాల వినియోగం అధికమైందన్నారు. గిరిజన ప్రాంతాల్లో సాగు చేస్తున్న చిరుధాన్యాలను గిరిజన మహిళలు ఆహారంగా తీసుకుని రక్తహీనత సమస్య నుంచి విముక్తి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ మురళీ, వ్యవసాయాధికారి నందు, ఎల్‌డీఎం రవితేజ తదితరులు పాల్గొన్నారు.



వంటకాలను రుచి చూస్తున్న జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్, పీవో గోపాలకృష్ణ, సబ్‌కలెక్టర్ అభిషేక్

ఐటీడీఏ స్పందనకు వినతుల వెల్లువ

- 47 అర్జీలు స్వీకరణ
- జాయింట్ కలెక్టర్ పర్యవేక్షణలో నిర్వాహణ

సాక్షి,పాడేరు: స్థానిక ఐటీడీఏ సమావేశమందిరంలో శుక్రవారం నిర్వహించిన స్పందనకు వినతులు వెల్లువెత్తాయి. జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్, సబ్ కలెక్టర్ అభిషేక్, ఐటీడీఏ పీవో ఆర్.గోపాలకృష్ణ, గిరిజనుల నుంచి వ్యక్తిగత,గ్రామాల సమస్యలపై 47 వినతులు స్వీకరించారు. ఆయా సమస్యలను పరిష్కరించాలని సంబంధిత అధికారులను వారు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌డీసీ శర్మ, డీఎంహెచ్‌వో డాక్టర్ జమాల్‌బాషా, ఐసీడీఎస్ పీడీ సూర్యలక్ష్మి, పీఐయూ ఈఈ లావణ్యకుమార్, డీఎల్‌పీవో కుమార్, ఆర్టీసీ డీఎం నాయుడు, తహసీల్దార్ త్రినాథరావు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

- పెదబయలు మండలం బొంగరం పంచాయతీ పోతులగరువు గెడ్డ నుంచి రాసకొండ బాలచెల్లమ్మ ఆలయం వరకు రోడ్డు నిర్మించాలని జామిగూడ ఎంపీటీసీ నిర్మల విన్నవించారు.
- కిఅంగన్‌వాడీ కేంద్రం, పాఠశాల మంజూరు చేయాలని ముదుపల్లి పంచాయతీ సావిడిమామిడి గ్రామానికి చెందిన నాగరాజు కోరారు.
- పాడేరు మండలం గొండెలి పంచాయతీ లింగాపుట్టు గ్రామానికి చెందిన పలాసి పిన్నయ్య సాగుభూములకు సర్వే జరిపి పట్టాలు మంజూరు చేయాలని కోరారు.
- ఇరడాపల్లి పంచాయతీ బొడ్డాపుట్టు, సరియాపల్లి గ్రామాలకు జి.మాడుగుల మండలంలోని విద్యుత్ లైన్లు తొలగించి, పాడేరు మండలం సోలముల గ్రామం మీదుగా కొత్త లైన్ ఇవ్వాలని గుల్లెలి లింగమూర్తి కోరారు.
- గబ్బంగి పంచాయతీ పనసపల్లి గ్రామంలో నిర్మించిన చెక్‌డ్యాం బిల్లులు చెల్లించాలని గొల్లోరి నీలకంఠం కోరారు.
- ముంచంగిపుట్టు మండలం కుమడ పంచాయతీ, బోనంగిపుట్టు గ్రామానికి తాగునీటి సౌకర్యం కల్పించాలని ముక్కి రమణ విన్నవించారు



గిరిజనుల నుంచి వినతులు స్వీకరిస్తున్న జేసీ శివశ్రీనివాస్, ఐటీడీఏ పీవో, సబ్‌కలెక్టర్

వలసల నివారణే లక్ష్యంగా ఉపాధి పనులు

- ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు: గిరిజన ప్రాంతంలో వలసలు నివారణే లక్ష్యంగా ఉపాధి కల్పన జరుగుతుందని ఉమ్మడి విశాఖ జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మండలంలో గల మాకవరం పంచాయతీ సేబుగుడ గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను శుక్రవారం ఆమె పరిశీలించారు. ఉపాధి పనుల్లో ఎదురవుతున్న సమస్యలపై ఉపాధి కూలీలను అడిగి తెలుసుకున్నారు. చేస్తున్న పనులకు అందుతున్న పేమెంట్ల పరిస్థితిపై ఆరా తీశారు. ఉపాధి పనులను సద్వినియోగం చేసుకోవాలని ఆమె కూలీలకు సూచించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ వలసలు నివారణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందన్నారు. ఇటీవల పెదబయలు మండలంలో కొన్ని కుటుంబాలు ఉపాధి కోసం మైదాన ప్రాంతాలకు వెళ్లి ప్రమాదంలో ప్రాణాలు కోల్పోవడం తనను తీవ్రంగా బాధించిదని అన్నారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా అన్ని విధాలుగా చర్యలు తీసుకుంటామని ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపీపీ భాగ్యవతి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



సేబుగూడలో ఉపాధి పనులను పరిశీలిస్తున్న జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

నేడు విద్యుత్ టారిఫ్ విడుదల

సాక్షి, విశాఖపట్నం: 2023-24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి విద్యుత్ చార్జీల ఉత్తర్వులను రాష్ట్ర విద్యుత్ నియంత్రణా మండలి (ఏపిఈఆర్‌సీ) చైర్మన్ జస్టిస్ సి.వి.నాగార్జునరెడ్డి శనివారం విడుదల చేయనున్నట్లు ఏపీఈపీడీసీఎల్ సీఎండీ కె.సంతోషరావు పేర్కొన్నారు. సీతమ్మధారలోని సంస్థ కార్పొరేట్ కార్యాలయంలో ఏటీసీ భవన కాన్ఫరెన్స్ హాల్లో శనివారం ఉదయం 11 గంటలకు ఈ కార్యక్రమం ప్రారంభమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీఈఆర్‌సీ సభ్యులు ఠాకూర్ రామ్ సింగ్, పి.రాజగోపాల్ రెడ్డిలతోపాటు రాష్ట్ర విద్యుత్ పంపిణీ సంస్థల సీఎండీలు కె.సంతోషరావు (ఏపీఈపీడీసీఎల్, ఏపీఎస్పీడీసీఎల్), జె.పద్మాజనార్దన్ రెడ్డి (ఏపీసీపీడీసీఎల్) పాల్గొంటారని పేర్కొన్నారు.

అగ్ని ప్రమాద బాధితులకు ఆర్థికసాయం



బాధితులతో మాట్లాడుతున్న సీఐ,ఎస్‌ఐలు

కొయ్యూరు: పోలీసులు మానవత్వం చాటుకున్నారు. ఇటీవల అంతాడ పంచాయతీ తాటిమానిపాలెంలో నాలుగు గృహాలు పూర్తిగా అగ్నికి ఆహుతయ్యాయి. బాధితులను శుక్రవారం సీఐ స్వామినాయడు ఆధ్వర్యంలో కొయ్యూరు,మంప ఎస్‌ఐలు రాజారావు,లోకేషకుమార్ పరామర్శించారు. రూ.20 వేల ఆర్థికసాయం అందజేశారు.ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బాధితులకు పోలీసు శాఖ అండగా ఉంటుందని తెలిపారు. ఆర్థికసాయం చేసిన పోలీసులను పలువురు అభినందించారు.

ఇంటర్ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థుల డిబార్

విశాఖ విద్య: ఇంటర్మీడియెట్ పరీక్షల్లో ఇద్దరు విద్యార్థులు డిబార్ అయ్యారు. శుక్రవారం విశాఖ, అనకాపల్లి, అల్లూరి సీతారామరాజు జిల్లాలో పరిధిలో 128 కేంద్రాల ద్వారా జనరల్, ఒకేషనల్ కోర్సులు కలిపి 49,373 మంది విద్యార్థులు పరీక్షకు హాజరుకావాల్సి ఉండగా, 48,346 మంది హాజరయ్యారు. దీంతో 97.92 శాతం హాజరు నమోదైనట్లు ఇంటర్మీడియెట్ బోర్డు ప్రాంతీయ పర్యవేక్షణాధికారి పి. ఉమారాణి తెలిపారు. అల్లూరి సీతారామరాజు జిల్లాలోని అరకులోని ఏపీటీడబ్ల్యూఆర్‌ఎస్ కేంద్రంలో ఇద్దరు విద్యార్థులు మాల్ ప్రాక్టీస్‌కు పాల్పడుతూ పట్టుబడ్డారు. తనిఖీ నిమిత్తం వెళ్లిన ఫ్లైయింగ్ స్క్వాడ్ బృందం మాల్ ప్రాక్టీసును గుర్తించి, ఆ ఇద్దరు విద్యార్థులను డిబార్ చేసినట్లు ఆర్‌ఐవో ఉమారాణి వెల్లడించారు. ఉమ్మడి విశాఖ జిల్లాలోని అన్ని కేంద్రాల్లో పరీక్షలు ప్రశాంత వాతావరణంలో జరుగుతున్నట్లు ఆమె తెలిపారు.

సెంచరీతో చెలరేగిన పాండురంగ

విశాఖ స్పోర్ట్స్: యూసీసీ టీ-20 క్వార్టర్ ఫైనల్స్‌లో ఈకోర్సా జట్టు 53 పరుగుల తేడాతో వైజాగ్ వెటరన్స్ సీసీపై విజయం సాధించింది. రైల్వే గ్రౌండ్స్‌లో శుక్రవారం జరిగిన మ్యాచ్‌లో ఈకోర్సా ఆరు వికెట్లకు 149 పరుగులు చేసింది. దీపక్ 49 పరుగులు చేశాడు. ప్రతిగా వైజాగ్ వెటరన్స్ 96 పరుగులకే ఆలౌటైంది. శంకరరావు మూడు వికెట్లు తీశాడు. జింక్ మైదానంలో జరిగిన మరో మ్యాచ్‌లో కావలీర్స్ జట్టు 66 పరుగుల తేడాతో గ్రేహౌండ్స్‌పై విజయం సాధించింది. కావలీర్స్ సీసీ రెండు వికెట్లు కోల్పోయి 192 పరుగులు చేసింది. పాండురంగ వంద పరుగులతో నిలిచాడు. హర్షవర్ధన్ 76 పరుగులు చేశాడు. ప్రతిగా గ్రేహౌండ్స్ 126 పరుగులే చేసింది.

రేషన్‌కార్డుదారులకు ఈకేవైసీ తప్పనిసరి

- జిల్లా పౌరసరఫరాల అధికారి శివప్రసాద్

సాక్షి, పాడేరు: రేషన్‌కార్డుదారులందరికీ తప్పనిసరిగా ఈకేవైసీ చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి శివప్రసాద్ సూచించారు. శుక్రవారం ఆయన సుండ్రుపుట్టు సచివాలయాన్ని సందర్శించారు. వలంటీర్లు, సచివాలయం డిజిటల్ అసిస్టెంట్లతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తులు పెండింగ్‌లో లేకుండా చూడాలన్నారు. సకాలంలోని లబ్ధిదారులకు సేవలందించాలన్నారు. జిల్లాలోని 70 సచివాలయాల్లో ఆధార్ అప్డేట్ కేంద్రాలు సిద్ధంగా ఉన్నాయన్నారు. ప్రతి ఒక్కరు వీటిని సద్వినియోగం చేసుకోవాలని ఆయన ఆదేశించారు.



సచివాలయంలోని సిబ్బందికి సూచనలు చేస్తున్న జిల్లా పౌరసరఫరాల అధికారి శివప్రసాద్

యువతకు ఉపయుక్తంగా ఆడియో ఇంజినీరింగ్ కోర్సులు

- ఏయూ చూపిన చొరవ అభినందనీయం
- సంగీత దర్శకుడు కమలాకర్

ఏయూక్యాంపస్: యువతకు ఉపయుక్తంగా ఆడియో ఇంజినీరింగ్ కోర్సులు నిలుస్తాయని ప్రముఖ సంగీత దర్శకుడు ప్రాణం కమలాకర్ అన్నారు. శుక్రవారం ఏయూలోని సెయింట్ లూక్స్ ఆడియో ఇంజినీరింగ్ మ్యూజిక్ ప్రొడక్షన్ విభాగంలో నిర్వహించిన 'మాస్టర్ క్లాస్' కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా విద్యార్థులనుద్దేశించి మాట్లాడుతూ ఏయూ వర్తమాన సమాజానికి అనుగుణంగా, యువతకు ఉపాధి అవకాశాలను కల్పించే లక్ష్యంతో ఆడియో ఇంజినీరింగ్ కోర్సులను అందించడం అభినందనీయమన్నారు. సంగీత రంగంలో ఎందరో నిష్ణాతులను అందించిన ఆశీర్వాద్ లూక్స్ మార్గదర్శకం దీనికి మరింత బలాన్ని చేకూరుస్తుందన్నారు.

కార్యక్రమంలో ఏయూ విద్యార్థులు, సంగీత, నృత్య విభాగం విద్యార్థులు పాల్గొన్నారు. విద్యార్థులకు సంగీత స్వరకల్పనలో వివిధ మెళకువలను వివరించారు. ప్రత్యక్షంగా వేణువుపై పలు స్వరాలకు పలకించి విద్యార్థుల్లో కొత్త ఉత్సాహాన్ని నింపారు. కార్యక్రమంలో భాగంగా ప్రాణం కమలాకర్‌ను వర్సిటీ తరపున సత్కరించారు. కార్యక్రమంలో సుమన్ సెయింట్ లూక్స్ నర్సింగ్ విద్యా సంస్థల చైర్మన్ ప్రీతమ్ లూక్స్ తదితరులు పాల్గొన్నారు.



సంగీత దర్శకుడు కమలాకర్‌ను సత్కరిస్తున్న ఆశీర్వాద్ లూక్స్ తదితరులు



వెదురు సోయగం

- జీ-20కి వెదురుతో ఆకృతులు
- విశాఖ రోడ్లకిరువైపులా విరబూయనున్న పూల అందాలు

- 8లో

క్షయ రహిత మన్యమే లక్ష్యం

- జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్
- జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

సాక్షి,పాడేరు: క్షయ వ్యాధి రహిత మన్యమే లక్ష్యంగా పనిచేయాలని జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్ పిలుపునిచ్చారు. స్థానిక ఐటీడీఏ సమావేశ మందిరంలో శుక్రవారం ప్రపంచ క్షయ నివారణ దినోత్సవాన్ని నిర్వహించారు. వ్యాధి నియంత్రణకు ఔషధాన్ని కనుగొన్న రాబర్ట్‌కాక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం క్షయ నివారణపై ప్రచార పోస్టర్లను జేసీతోపాటు ఐటీడీఏ పీవో గోపాలకృష్ణ,సబ్‌కలెక్టర్ అభిషేక్ తదితరులు ఆవిష్కరించారు. క్షయవ్యాధి నియంత్రణకు కృషి చేస్తున్న పలు పీహెచ్‌సీల వైద్యులు,సిబ్బందితో పాటు వ్యాధిని జయించి ఆరోగ్యవంతులైన పలువురు గిరిజనులను సత్కరించారు.అలాగే టీబీ రోగులకు పౌష్టికాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జేసీ మాట్లాడుతూ గిరిజన ప్రాంతాల్లో క్షయ వ్యాధిపై గ్రామాల్లో విస్తృత ప్రచారం చేయాలన్నారు. వైద్యపరీక్షలను విస్తృతం చేయాలని, వ్యాధి నిర్ధారణ జరిపి రోగులకు మెరుగైన వైద్యసేవలు కల్పించాలని సూచించారు. పాతబస్టాండ్‌లో టీబీపై అవగాహన ర్యాలీని ట్రైనీ కలెక్టర్ శ్రీవాత్సవ జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్‌వో డాక్టర్ జమాల్‌బాషా, టీబీ కంట్రోల్ జిల్లా అధికారి డాక్టర్ విశ్వేశ్వరనాయుడు, ఇతర వైద్యులు పాల్గొన్నారు.



ప్రచార పోస్టర్లను ఆవిష్కరిస్తున్న జాయింట్ కలెక్టర్ శివశ్రీనివాస్, పీవో, సబ్‌కలెక్టర్

క్షయ వ్యాధిపై అవగాహన తప్పనిసరి

ముంచంగిపుట్టు: క్షయ వ్యాధిపై ప్రతిఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, తద్వారా నిర్మూలన సాధ్యమని ఉమ్మడి జిల్లాల జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం సీహెచ్‌సీ, పీహెచ్‌సీల వైద్యాధికారులు, వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో పలు పాఠశాలలో విద్యార్థులతో జాతీయ క్షయ నిర్మూలన కార్యక్రమంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న జెడ్పీ చైర్ పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ క్షయ వ్యాధిపై ప్రజల్లో అవగాహన కలిగితే వ్యాధి నివారణ సాధ్యం అవుతుందన్నారు. వారిలో చైతన్యం నింపేందుకు అధికారులు కృషి చేయాలని ఆమె పేర్కొన్నారు. క్షయ వ్యాధికి సంబంధించి ప్రభుత్వ ఆస్పత్రుల్లో ఆధునిక వైద్యం అందుబాటులో ఉందన్నారు. ఉచితంగా మందులు పొందవచ్చన్నారు. ఎంపీడీవో కిరణ్‌కుమార్, వైద్యాధికారులు శ్యాంప్రసాద్, మౌనిక, శిరీషా, టీబీ సూపర్‌వైజర్ మూర్తి, ఎంపీహెచ్‌వో సుబ్రమణ్యం,హెచ్‌వీలు వేదవతి, కృష్ణవేణి, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.



క్షయ వ్యాధిపై అవగాహన కల్పిస్తున్న జెడ్పీ చైర్ పర్సన్ సుభద్ర,వైద్య సిబ్బంది

క్లుప్తంగా

250 మందికి రక్త పరీక్షలు

చింతూరు: మండలంలోని ఏడుగురాళ్లపల్లిలో సీఆర్పీఎఫ్-141 బెటాలియన్ ఆధ్వర్యంలో శుక్రవారం ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏడుగురాళ్లపల్లి, పేగ పంచాయతీలకు చెందిన 250 మందికి రక్తపరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు. పిల్లలకు క్రీడా సామగ్రి, యువతకు ఫుట్‌బాల్, వాలీబాల్ కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా కమాండెంట్ ప్రశాంత్‌ధర్ మాట్లాడుతూ ఏజెన్సీ ప్రజలకు సాయం అందించేందుకు సీఆర్పీఎఫ్ ముందుంటుందని, దీనికోసం సివిక్ యాక్షన్ కార్యక్రమాలు చేపడుతున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సెకండ్ ఇన్ కమాండెంట్ కమల్‌వీర్ యాదవ్, చింతూరు సీఐ అప్పలనాయుడు, ఎస్‌ఐ శ్రీనివాసరావు, డాక్టర్ కల్పన, డాక్టర్ ప్రసన్న, సర్పంచ్‌లు సవలం సత్తిబాబు, చంద్రయ్య పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత


పనస రామాలయంలో పూజలు చేస్తున్న ఉమ్మడి జిల్లాల జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర

ముంచంగిపుట్టు: మండలంలోని వనుగుమ్మ పంచాయతీ పనస గ్రామంలో టీటీడీ నిధులు రూ.20లక్షలతో నిర్మించిన సీతారామాలయాన్ని శుక్రవారం ఉమ్మడి జిల్లాల జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర ప్రారంభించారు. అనంతరం సీతారాముల విగ్రహాలను ప్రతిష్ఠించారు.ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీ చైర్‌పర్సన్ జల్లిపల్లి సుభద్ర మాట్లాడుతూ శ్రీరామనవమి పండుగ ముందే రామాలయం ప్రారంభించడం చాలా ఆనందంగా ఉందన్నారు.ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో ప్రజాలంతా సుభిక్షంగా ఉన్నారని, ఆలయాల నిర్మాణానికి ప్రభుత్వం నుంచి ఎప్పుడూ సహకారం ఉంటుందన్నారు. అనంతరం పనస గ్రామంలో నెలకొన్న సమస్యలను గ్రామస్తులకు అడిగి తెలుసుకున్నారు. వైస్‌ఎంపీపీ భాగ్యవతి,వైసీపీ మండల అధ్యక్షులు మల్లికార్జున్,సర్పంచ్‌లు,ఎంపీటీసీలు, మండల వైసీపీ నేతలు, పలు గ్రామాల గిరిజనులు పాల్గొన్నారు.

వెదురు సోయగం

- జీ-20కి వెదురుతో ఆకృతులు
- మైదుకూరులో రూపుదిద్దుకున్న బాస్కెట్లు, పోల్స్, తబలాలు
- ఇప్పటికే నగరానికి చేరుకున్న బ్యాంబూ ఉత్పత్తులు
- వీటిపై పూణే, కడియంల నుంచి రప్పిస్తున్న పూలమొక్కలు
- విశాఖ రోడ్లకిరువైపులా విరబూయనున్న అందాలు
- ఈ తరహా రాష్ట్రంలో ఇదే తొలిసారి

సాక్షి, విశాఖపట్నం : అందాల విశాఖలో వెదురు సోయగాలు కనువిందు చేయనున్నాయి. జీ-20 దేశాల సదస్సుకు వచ్చే అతిథులను విశేషంగా ఆకట్టుకోనున్నాయి. ఈనెల 28, 29 తేదీల్లో జరగనున్న ఈ సదస్సుకు విశాఖ నగరం ఆతిథ్యం ఇస్తోంది. ఇందుకోసం నగరం ముస్తాబవుతోంది. పర్యావరణ హిత వెదురుతో మోడరన్ బాస్కెట్లు, బ్యాంబూ పోల్స్, బ్యాంబూ తబలాల ఆకృతితో వీటిని వైఎస్సార్ జిల్లా మైదుకూరులో తయారు చేయిస్తున్నారు. అక్కడ వెదురు ఉత్పత్తుల తయారీలో నైపుణ్యం ఉన్న వారితో వీటిని వినూత్నంగా రూపొందిస్తున్నారు. వీటిపై అందంగా పూసే పూల మొక్కలను అమర్చనున్నారు. వీటిని ఆర్కే బీచ్‌లోని నోవోటెల్ హోటల్ నుంచి రుషికొండ సమీపంలో ఉన్న జీ-20 సదస్సు జరిగే ర్యాడిసన్ బ్లూ హోటల్ ప్రాంతం వరకు రోడ్డుకు ఇరువైపులా, రోడ్డు మధ్యలోని డివైడర్ల పైన, బీచ్‌రోడ్డులోని ఫుట్‌పాత్‌ల పైన ఏర్పాటు చేయనున్నారు. ఇందులో 500 వరకు బ్యాంబూ బాస్కెట్లు, 50కి పైగా తబలాలు, 200 వరకు బ్యాంబూ పోల్స్ ఉండనున్నాయి. ఇవి కాకుండా మరో వెయ్యి వరకు వెదురు ఫ్లవర్ వాజ్‌లను కూడా సిద్ధం చేస్తున్నారు. రాష్ట్ర బ్యాంబూ మిషన్, మేదరి హ్యాండీ క్రాఫ్ట్స్ అండ్ వెల్ఫేర్ డెవలప్‌మెంట్ సొసైటీ ద్వారా వీటన్నిటినీ తయారు చేస్తున్నారు. గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ రాజశేఖర్‌రెడ్డి పర్యవేక్షణలో వీటి ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఈ వెదురు ఉత్పత్తులను మైదుకూరు నుంచి సింహాచలం నర్సరీ వద్దకు తీసుకొచ్చారు. రవాణాలో కొన్నింటి వార్నిష్‌లు పాడయ్యాయి. అలాంటి వాటికి మళ్లీ వార్నిష్‌లు వేస్తున్నారు. నేడో, రేపో వీటిని ఎంపిక చేసిన ప్రాంతాల్లో ఏర్పాటు చేయనున్నారు.

పూణే, కడియంల నుంచి పూలమొక్కలు

వెదురు ఆకృతులపై ఏర్పాటు చేసే ప్రత్యేక రకాల పూల మొక్కలను (ఫ్లవరింగ్ ప్లాంట్స్) పూణే, కడియం నర్సరీల నుంచి రప్పిస్తున్నారు. వీటిని అమర్చాక పూలు వికసిస్తాయి. అవి నాలుగైదు రోజుల పాటు వాడిపోకుండా ఉంటాయి. నోవోటెల్-రాడిసన్ బ్లూ హోటళ్ల మధ్య బీచ్ రోడ్డులో విదేశీ ప్రతినిధుల రాకపోకలుంటాయి. దీనిని దృష్టిలో ఉంచుకుని వెదురు ఆకృతులపై అమర్చిన పూల మొక్కలు ఈ ప్రతినిధులను ఆకట్టుకోనున్నాయి. ఉగాది సందర్భంగా తాడేపల్లిలోని సీఎంఓ వద్ద ఇలాంటి వాటినే ఏర్పాటు చేశారు. అవి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డితో పాటు ఎందరినో అలరించాయి.


విశాఖ నగరంలో కొలువుదీరనున్న వెదురు ఆకృతుల్లో పూల సోయగాలు

ఈ తరహా ఇదే తొలిసారి..

ఇప్పటివరకు దేశంలోని త్రిపుర, అస్సాం, మేఘాలయ తదితర ఈశాన్య రాష్ట్రాలల్లోనే ఈ తరహా వెదురు ఆకృతులు తయారవుతున్నాయి. తొలిసారిగా ఆంధ్రప్రదేశ్‌లో వీటిని ప్రవేశపెడుతున్నట్టు రాష్ట్ర మేదర కార్పొరేషన్ డైరెక్టర్ రాఘవేంద్ర 'సాక్షి'కి తెలిపారు. మైదుకూరులో మూడు వారాల నుంచి వీటి తయారీలో నైపుణ్యం ఉన్న మేదరులు రేయింబవళ్లు శ్రమించి వీటిని రూపొందిస్తున్నారని చెప్పారు. జీ-20 సదస్సు ముగిశాక మళ్లీ వీటిని భద్రపరచుకోవచ్చు. మూడు, నాలుగేళ్ల పాటు ఇవి చెక్కు చెదరవు. అందువల్ల భవిష్యత్తులో ఇలాంటి ప్రతిష్ఠాత్మక సదస్సులు జరిగినప్పుడు మళ్లీ వీటిని బ్యూటిఫికేషన్ కోసం ఉపయోగించుకోవచ్చని గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ కార్పొరేషన్ ఎండీ రాజశేఖర్‌రెడ్డి 'సాక్షి'కి చెప్పారు. వెదురు పెంపకాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తోందని, దీంతో ముందు వెదురుకు కొరత ఏర్పడదని, పర్యావరణ హిత వెదురుతో అనేక రకాల ఆకృతులను విస్తృతం చేసేందుకు దోహదపడుతుందని తెలిపారు.

వైఎస్సార్ ఆసరాతో భరోసా


మర్రిపాలెంలో మాట్లాడుతున్న ఎంపీపీ కృష్ణారెడ్డి


డ్వాక్రా సంఘ సభ్యుల సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీటీసీ సభ్యుడు వెంకటరామిరెడ్డి

రంపచోడవరం: జిల్లాలో కొయ్యూరు, సీలేరు, గంగవరం, రంపచోడవరం ప్రాంతాల్లో వైఎస్సార్ ఆసరా పథకం మూడో విడత సొమ్మును ప్రభుత్వం డ్వాక్రా సంఘ సభ్యుల ఖాతాల్లోకి జమ చేసింది. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల్లో జరిగిన కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు తదితరులు మాట్లాడుతూ కార్యక్రమాన్ని పొదుపు సంఘాలు సద్వినియోగం చేసుకోవాలన్నారు.డ్వాక్రా సంఘాల మహిళలకు ప్రభుత్వం మంజూరు చేస్తున్న వైఎస్సార్ ఆసరా నగదు మహిళల జీవితాలకు ఎంతో ఆసరా కల్పిస్తుందన్నారు. వైఎస్సార్ ఆసరా ప్రతి మహిళ అభివృద్ధికి తోడ్పాడుపడుందన్నారు అలాగే మహిళలు కోసం అనేక పథకాలను వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. వైఎస్సార్ ఆసరాతో ఆర్థిక భరోసా పొందవచ్చన్నారు. సర్పంచ్ మంగా బొజ్జయ్య ఆనంద్‌రెడ్డి, , ఉప సర్పంచ్ కన్నబాబు, ఎంపీడీవో కుమార్‌బాబు, వెలుగు సీసీలు, ఎంపీటీసీ సభ్యుడు వంశీ, గృహ సారధి బంధం లక్ష్మి, మాజీ ఎంపీటీసీ వీరయ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

కొయ్యూరు: చీడిపాలెంలో సర్పంచ్ ఎన్.సోమన్నదొర ఆధ్వర్యంలో ఆసరా సమావేశాన్ని నిర్వహించారు. ఆసరా మూడు విడతలుగా రూ.49.21 లక్షలు రాగా నాల్గోవ విడతతో కలిపి మొత్తం రూ.65.61 లక్షలు వచ్చాయని తెలిపారు.


చెక్కులు అందిస్తున్న సర్పంచ్ బొజ్జయ్య, ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి

గంగవరం : మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో ఎంపీపీ పల్లాల కృష్ణారెడ్డి, సర్పంచ్‌లు వెంకటేశ్వర్లుదొర, రామలక్ష్మి, వెలుగు సీసీ విజయలక్ష్మి, శాంతిరాజు తదితరులు పాల్గొన్నారు.

ఎటపాక: మండల కేంద్రంలో జరిగిన కార్యక్రమంలో గుండాల ఎంపీటీసీ సభ్యులు వెంకట్రామిరెడ్డి , సర్పంచ్ గుండి , ఏపీఎం స్వామి, సీసీలు సత్యనారాయణ,కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

డిగ్రీ విద్యార్థుల బయోలాజికల్ టూర్


పద్మాపురం గార్డెన్ వద్ద పాడేరు డిగ్రీ కళాశాల విద్యార్థులు

సాక్షి,పాడేరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు చెందిన పలు సైన్స్ విభాగాల విద్యార్థులు శుక్రవారం అరకులోయలో బయెలజికల్ టూర్ నిర్వహించారు. దీనిలో భాగంగా పద్మాపురంలోని బొటానికల్ గార్డెన్‌ను సందర్శించారు. అన్ని రకాల వృక్షజాతులను పరిశీలించారు. వాటి వివరాలు తెలుసుకున్నారు. తేనెటీగల పరిశ్రమపై అవగాహన కల్పించారు. వైస్ ప్రిన్సిపాల్ టి.ఎస్.రసూల్, జువాలిజి, బోటనీ విభాగం అధిపతులు రమేష్‌కుమార్, చంద్రకళ, ఎన్‌ఎస్‌ఎస్ పీవో గౌరీశంకరరావు పాల్గొన్నారు.

గంజాయి నిందితులపై ప్రత్యేక నిఘా

అనకాపల్లిటౌన్: గంజాయి కేసుల్లో బెయిల్‌పై వచ్చిన నిందితుల మీద ప్రత్యేక నిఘా ఉంచాలని ఎస్పీ గౌతమిసాలి అన్నారు. స్థానిక ఎస్పీ కార్యాలయంలో శుక్రవారం నెలవారీ నేరసమీక్ష నిర్వహించారు. గంజాయి కేసుల్లో దర్యాప్తు పెండింగ్‌లో ఉండడానికి గల కారణాలపై ఆరా తీశారు. గంజాయి రవాణా చేసేవారితోపాటు వారికి సహాయం చేసే వారిపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణకు కృషి చేయాలని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను ముమ్మరం చేయాలన్నారు. అంతకుముందు విధి నిర్వహణలో ఉత్తమ ప్రతిభకనబరిచిన వారికి ప్రశంసాపత్రాలు అందజేసి, సత్కరించారు. అదనపు ఎస్పీలు బి.విజయభాస్కర్, పి.సత్యనారాయణరావు, అనకాపల్లి, పరవాడ, నర్సీపట్నం ఇన్‌చార్జి డీఎస్పీలు మళ్ల మహేశ్వరరావు, పి.శ్రీనివాసరావు, కె.ప్రవీణ్‌కుమార్, ఆర్మ్‌డ్ రిజర్వ్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, సీఐలు దాడి మోహనరావు, చంద్రశేఖర్, లక్ష్మణ్‌మూర్తి, అప్పలనాయుడు, ఎస్ఐలు పాల్గొన్నారు.

గిరి గ్రామాల అభివృద్ధే లక్ష్యం


రంగబయలు గిరిజనులతో మాట్లాడుతున్న ఎస్ఐ రవీంద్ర


కోసంపుట్టులో యువతకు వాలీబాల్ కిట్ అందిస్తున్న ఎస్ఐ రవీంద్ర

ముంచంగిపుట్టు: మారుమూల గిరిజనులు సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండి అభివృద్ధి పథంలో నడవాలని ముంచంగిపుట్టు ఎస్ఐ కె.రవీంద్ర అన్నారు.మండలంలోని అత్యంత మారుమూల రంగబయలు పంచాయితీ కోసంపుట్టు, మొండిగూ, ధనుబాడ్, మల్లిపోధర్, మట్టిగూడ, బుడపనస, మోజగూడ, నూవగూడ, డెంగిసిమిల్లి, వలజంగి, చంపాపుట్టు, లంగ్భాపోధర్, రంగబయలు గ్రామాల్లో గత రెండు రోజులుగా క్యాప్-14, పోలీసులు, స్పెషల్ పార్టీ పోలీసులు గిరిజనులతో మమేకమై సమావేశాలు నిర్వహించి, వారి సమస్యలు తెలుసుకున్నారు. ,ప్రభుత్వం,పోలీసుశాఖ ద్వారా జరుగుతున్న కార్యక్రమాలను వివరించారు. గిరిజన యువతకు ప్రభుత్వం కల్పిస్తున్న ఉద్యోగ,ఉపాధి అవకాశాలను వివరిస్తూ వాలీబాల్ కిట్లను పంపిణీ చేశారు. గ్రామాల్లో అనారోగ్యంతో బాధపడుతున్న వారికి మందులను అందించి వ్యాధులు ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలు, గంజాయికి దూరంగా ఉండాలని తెలియజేశారు. పలు గ్రామాల్లో తాగునీరు, బీటీ రోడ్డులు, వంటి సమస్యలను ఆ ప్రాంత గిరిజనులు ఎస్ఐ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఎస్ఐ రవీంద్ర మాట్లాడుతూ మారుమూల గిరిజన పల్లెల అభివృద్ధే లక్ష్యంగా పోలీసు శాఖ నిరంతరం పనిచేస్తోందన్నారు. ,చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉంటూ గ్రామాలను అభివృద్ధి చేసుకోవాలని,ఏ సమస్య ఉన్నా పోలీసుల దృష్టికి వచ్చి నిర్భయంగా చెప్పుకోవచ్చు అని అన్నారు.

జీ- 20 సదస్సుకు పటిష్ట ఏర్పాట్లు


- సమన్వయంతో విధులు నిర్వర్తించాలి
- డ్రోన్లతో కార్యకలాపాలు నిషిద్ధం
- నగర పోలీస్ కమిషనర్ శ్రీకాంత్

మహారాణిపేట: అధికారులందరూ సమన్వయంతో విధులు నిర్వర్తించి జీ-20 సదస్సును విజయవంతం చేయాలని నగర పోలీస్ కమిషనర్ సిహెచ్ శ్రీకాంత్ కోరారు. అడ్వాన్స్ సెక్యూరిటీ లైజన్(ఏఎస్ఎల్)లో భాగంగా రాడిసన్ బ్లూ హోటల్‌లో జీ-20 సదస్సు ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. జీ-20 సదస్సు దేశానికి, రాష్ట్రానికి ప్రతిష్టాత్మకరమైందన్నారు. ఎటువంటి సమస్యలు తలెత్తకుండా విధులు నిర్వర్తించాలన్నారు. వివిధ దేశాల నుంచి వచ్చే అతిథులకు విమానాశ్రయంలో స్వాగత ఏర్పాట్లు, లైజన్ ఆఫీసర్లు, తదితర ఏర్పాట్లపై చర్చించి పలు సూచనలు చేశారు. అతిథులు కాపులుప్పాడ వద్ద ఎనర్జీ ప్లాంట్, ముడసర్లోవ ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్, మాధవధార వద్ద వాటర్ సస్టైనబుల్ ప్రాజెక్టులను సందర్శిస్తారని వివరించారు. 28న డిన్నర్, సాంస్కృతిక కార్యక్రమాలు, 29వ తేదీన ఉదయం యోగా కార్యక్రమం ఉంటుందని చెప్పారు. సదస్సు జరిగే రోజుల్లో నగరంలో డ్రోన్లతో ఎలాంటి కార్యక్రమాలు చేపట్టరాదన్నారు. అతిథులు సందర్శించే రోజుల్లో పర్యాటక ప్రాంతాల్లో పర్యాటకులకు ప్రవేశం ఉండదన్నారు. జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు మాట్లాడుతూ అతిథులకు సంప్రదాయ పద్ధతుల్లో స్వాగత ఏర్పాట్లు చేస్తామన్నారు. హోటల్ వద్ద పార్కింగ్, సదస్సుకు వచ్చే అతిథుల రిజిస్ట్రేషన్ కౌంటర్, వసతి, తదితర విషయాలపై జాయింట్ కలెక్టర్ కె.ఎస్.విశ్వనాథన్, డీసీపీ సుమిత్ సునీల్ గరుడ్‌లతో సీపీ, కమిషనర్ చర్చించారు. విద్యుత్ అంతరాయం లేకుండా తగు చర్యలు తీసుకోవాలని ఏపీఈపీడీసీఎల్ అధికారులను ఆదేశించారు. బీచ్ ఫ్రంట్‌ను పరిశీలించి అతిథులకు సిటింగ్ ఏర్పాట్లపై చర్చించారు. ఆర్డీవోలు హుస్సేన్ సాహెబ్, భాస్కర్ రెడ్డి, జోనల్ కమిషనర్, పలువురు పోలీసు అధికారులు, రెవెన్యూ అధికారులు, తదితరులు పాల్గొన్నారు. కాపులుప్పాడ వద్ద ఎనర్జీ ప్లాంట్, ముడసర్లోవలోని ఫ్లోటింగ్ సోలార్ పవర్ ప్లాంట్, మాధవధారలోని వాటర్ సస్టైనబుల్ ప్రాజెక్టులను సందర్శించారు.



సందర్శిస్తున్న నగర పోలీసు కమిషనర్ శ్రీకాంత్, చిత్రంలో జీవీఎంసీ కమిషనర్ రాజాబాబు, జేసీ విశ్వనాథన్, డీసీపీ సుమిత్ సునీల్ గరుడ్

విశాఖలో సీసీఎల్ సందడి

- ఆసక్తిగా సాగిన సీసీఎల్ తొలి సెమీ ఫైనల్
- వైఎస్సార్ స్టేడియంలో తారల సందడి


మ్యాచ్‌ను తిలకిస్తున్న నటుడు సుదీప్

విశాఖ స్పోర్ట్స్: పీఎంపాలెంలోని వైఎస్సార్ ఏసీఏ-వీడీసీఏ స్టేడియం వేదికగా సెలబ్రిటీ క్రికెట్ లీగ్ తొలి సెమీ ఫైనల్ చివరి బంతి వరకు ఉత్కంఠగా సాగింది. భోజ్‌పురి దబాంగ్ చివరి రెండు బంతులకు 10 పరుగులు చేయాల్సిన తరుణంలో.. అగర్ ఒక బంతిని ఫోర్‌గా, చివరి బంతిని సిక్సర్‌గా మలిచాడు. దీంతో ముంబయి హీరోస్ డీలా పడిపోయారు. ప్రస్తుత సీజన్ సెలబ్రిటీ క్రికెట్ లీగ్(సీసీఎల్) నాకవుట్ పోటీలు శుక్రవారం వైఎస్సార్ స్టేడియంలో ప్రారంభమయ్యాయి. తొలి రోజు రెండు సెమీస్‌లు జరిగాయి. ఫ్లడ్‌లైట్ల వెలుతురులో జరిగిన తొలి సెమీస్‌లో ముంబయి హీరోస్‌తో భోజ్‌పురి దబాంగ్ జట్టు తలపడింది. టాస్ గెలిచిన దబాంగ్ జట్టు ఫీల్డింగ్ ఎంచుకోవడంతో హీరోస్ ఆటకు దిగారు. టీ-20 మ్యాచ్ అయినా పదేసి ఓవర్లతో రెండు ఇన్నింగ్స్‌గా సాగింది. ఈ మ్యాచ్ తొలి ఇన్నింగ్స్ 10 ఓవర్లలో ఐదు వికెట్లు కోల్పోయి 109 పరుగులు చేసింది. సమీర్ 34 పరుగులు చేశాడు. ప్రతిగా దబాంగ్ జట్టు ఆరు వికెట్లు కోల్పోయి 80 పరుగులే చేయడంతో తొలి ఇన్నింగ్స్‌లో 29 పరుగులు వెనుకబడింది. ప్రవేశ్ 21 పరుగులు చేశాడు. కెప్టెన్ మనోజ్ తివారి 12 బంతుల్లోనే 19 పరుగులు చేశాడు. ఇక హీరోస్ రెండో ఇన్నింగ్స్‌లో 62 పరుగులకే మరో రెండు బంతులుండగానే ఆలౌట్ అయింది. 92 పరుగుల లక్ష్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన దబాంగ్ జట్టు చివరి మూడు ఓవర్లలో 31 పరుగులు చేయాల్సి వచ్చింది. చివరికి దబాంగ్ జట్టు హీరోస్‌పై ఆరు వికెట్ల తేడాతో విజయం సాధించింది.


తారల కేరింతలు


ఏజెంట్ చిత్రంలోని పాటను విడుదల చేస్తున్న అఖిల్, సాక్షి విద్య

భార్యను హతమార్చిన భర్త

- సహజమరణంగా నమ్మించే ప్రయత్నం
- పోలీస్ విచారణలో నిజాన్ని ఒప్పుకున్న వైనం

సింహాచలం : వేరొక మహిళతో వివాహేతర సంబంధం పెట్టుకుని, కట్టుకున్న భార్యను హత్యచేసి, దాన్ని సహజమరణంగా సృష్టిద్దామనుకున్నాడు ఓ ప్రబుద్ధుడు. గతంలో అతనిపై ఉన్న ఫిర్యాదు, మృతురాలి బంధువుల ఆరోపణల కోణంలో పోలీసులు విచారణ జరపగా చివరకు తానే హత్య చేశానని నేరం అంగీకరించాడు. వివరాలిలోకి వెళ్తే... జీవీఎంసీ 98వ వార్డు పరిధి అప్పన్నపాలేనికి సమీపంలోని జేఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో ఉంటున్న కిలాని శివ(27)కు విజయనగరం జిల్లా కొత్తవలస మండలం రామలింగాపురం దరి తుమ్మేరుపాలేనికి చెందిన శ్రీదేవి (23)తో 2017లో వివహం జరిగింది. వీరికి ఇద్దరు పిల్లలు ఉన్నారు. జేఎన్ఎన్‌యుఆర్ఎం కాలనీలో సొంతింట్లోని శివ నివాసమంటున్నాడు. పై పోర్షన్‌లో శివ తల్లి, అతని అన్నయ్య ఉంటున్నారు. శివ జీవీఎంసీ 8వ జోన్‌లో చెత్త తరలించే వాహనానికి డ్రైవరుగా పనిచేస్తున్నాడు. శివకు కొంతకాలంగా వేరొక మహిళతో వివాహేతర సంబంధం ఉండటంతో భార్య శ్రీదేవి నిలదీస్తూ వస్తోంది. దీంతో తరచూ భార్యను వేధిస్తుండేవాడు. ఈవిషయంపై పెందుర్తి పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు కూడా నమోదైంది. గురువారం రాత్రి కూడా భార్యతో గొడవపడ్డాడు. శుక్రవారం తెల్లవారుజామున నాలుగు గంటల సమయంలో నిద్రిస్తున్న శ్రీదేవి మొఖంపై తలగడ పెట్టి, మెడకు టవల్‌చుట్టి ఊపిరి ఆడకుండా చేసి చంపేశాడు. ఉదయం ఆమె లేవడం లేదని, కళ్లు తిరిగి పడిపోయిందని చుట్టుపక్కల వాళ్లని నమ్మించే ప్రయత్నం చేశాడు. తొలుత గోపాలపట్నంలోని ఒక ప్రైవేటు ఆస్పత్రికి, ఆ తర్వాత 30 పడకల ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లాడు. సమాచారం అందుకున్న శ్రీదేవి తల్లిదండ్రులు, బంధువులు ఆస్పత్రికి చేరుకున్నారు. శ్రీదేవి మృతి చెందిందని తెలుసుకుని ఆమెది సహజ మరణం కాదని, ఆమె భర్తే హత్య చేశాడని వారంతా ఆరోపించారు. ఈవిషయంపై శ్రీదేవి తల్లి గుంపాడ రాము ఫిర్యాదు మేరకు శివని పెందుర్తి సీఐ అప్పారావు ఆధ్వర్యంలో పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించారు. విచారణలో తానే హత్య చేసినట్టు శివ ఒప్పుకున్నాడు. శ్రీదేవి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కేజీహెచ్‌కు తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సాక్షి క్లాసిఫైడ్స్

Education

DISTANCE EDUCATION

■ Open 10th, ఇంటర్, డిగ్రీ, PG కోర్సులు ఆంధ్ర యూనివర్సిటీ ద్వారా 100% పాస్ గ్యారంటీ సన్‌రైజ్ యూనివర్సిటీ ద్వారా వన్ సిట్టింగ్ కోర్సులు కలవు. సిద్ధార్థ్ అకాడమీ, NAD. ఫోన్ : 97010 39939 [V-776907]

Real Estate

FLAT FOR SALE

■ Luxury Flat For Sale 3 BHK at Kommadi 1345 Sft E/F, 1290 W/F Near Madhurawada. Cont : 98487 98168, 95333 97115 [V-1775]

■ అక్కయ్యపాలెంలో 2 BHK ఫ్లాట్ రూ.45 లక్షలకే అమ్మకం. E/F, గ్రౌండ్ ఫ్లోర్, 2 వీలర్ పార్కింగ్, 80 ఫీట్ రోడ్, మహారాణి పార్లర్ దగ్గరలో. ఫోన్: 88941 99419 [V- 11534]

■ 3 BHK 1400 Sft Flat with 24 Hrs wtr, CP, CC Camaras, 4th Flr, with Xlent, View. Marble Flr, Cup Boards Fans, RO WTR @ 1 CR. Ph : 92906 63125, 92473 62689 [V-5666]

■ Ready to Occupy, 2 BHK 5th Floor, 1150 Sft, North facing with fully Furnished Deluxe Flat with Car parking, 6 yrs. Old, Akkayyapalem, 80 Ft Rd. Ramachandra Nagar. Ph : 93919 56902, 87909 63867 [V- 10353]

■ Dlx. Flat for sale, 1110 Sft. 2BHK E/F, W/F, Nr. Sujathanagar, Very close to BRTS Road, Ready to occupy. Contact : 98666 66900, 97003 67967 [V- 10267]

■ HYDERABAD, KUKATPALLY Behind Metro Shopping Mall, Main Road. Maitri Nagar, GHMC Approved. 3BHK Flats. Ready to occupy. Limited Flats with all amenities Ph : 9347566287 [HA-1069]

R/E WANTED

■ ప్రముఖ కార్పొరేట్ విద్యాసంస్థకు 1.25 ఎకరాల స్థలంలో 40,000 చ॥అడుగుల బిల్డింగ్ గాజువాక, కూర్మన్నపాలెం పరిసరాలలో లీజు పద్ధతిలో కట్టి ఇచ్చుటకు ఆసక్తిగలవారు సం॥ 91210 01779. [V-10357]

HOUSE FOR SALE

■ Duplex Villas For Sale at Anakapalli Near Amal Collage. Anandini Home & "Price" Start From 45 Laks Onwords Including GST. Contact : 70138 77535, 98480 39898. [V-780426]

LAND FOR SALE

■ For Sale 163 Acres Single-Bit prime Land, Clear Title, Road-facing. Close to Vijayawada - Nagpur Expressway, Excellent Environment for Living, Business and agriculture, High iron soil. Nawabpet(V), Chityala(M), Bhupalpally(D). Contact : 7675868777, 9390085828. info@amodagroup.com [HA-26365]

PLOT FOR SALE

■ పెందుర్తికి 12 కి.మీ॥ దూరంలో (మర్రిపాలెం) వెంటనే ఇల్లు కట్టుకొనే వీలుగా ల్యాండ్ కన్వర్షన్, 30 అ॥ రోడ్స్‌తో చ॥గ॥ కేవలం 6500/- మాత్రమే. Ph : 73964 46819. [V- 2438]

■ భూమిపై పెట్టుబడి భవిష్యత్తుకు రాబడి కె.కోటపాడులో ఫామ్ ల్యాండ్ ఒక గజం రేటు Rs. 4,500/- DTCP Approvalతో వెంటనే Spot రిజిస్ట్రేషన్. ఫోన్ : 95420 63328, 70133 86145 [V- 10325]

TO - LET

■ House For Rent : 2 BHK, 1 BHK Fully Furnished with AC's at NAD Junction Families / Companies / Single. Cont : 96868 09305, 99666 66659 [V-7377]

Services

BUSINESS OFFER

■ Capro కంపెనీ ప్రొవైడ్ అన్ని రకముల బిజినెస్ ప్రాపర్టీ ప్రాజెక్టు కొరకు LAP & Agent's కావలెను, మంచి జీతం + కమీషన్, ✆ 9319814720. [T-1196145]

డిస్ట్రిబ్యూటర్స్ కావలెను

■ ఎక్కువధర మెషినుతోవచ్చే TDS, అల్కలైన్, AO, -ORPలతో కూడిన మంచి నీటిని చాలా తక్కువధర ప్రొడక్టుతో ప్రతిఇంటికీ ఇచ్చేందుకు డీలర్స్ కావాలి. ✆ 77993 57879 [O-759018]

MARRIAGE SERVICE

■ హిందువులలో అన్ని కులములవారికి మొదట మరియు ద్వితీయ వివాహములు చూడబడును. స్వయంగా మేమే వచ్చి వధువు లేదా వరుడు యొక్క వివరములు తీసుకుంటాము. (షరతులు వర్తిస్తాయి). ఫోన్ : 89776 36485 [V- 10363]

OLD AGE HOME

■ Elder Home గాజువాక & అక్కయ్యపాలెం వృద్ధుల ఆశ్రమం, వృద్ధులకు మంచాన వున్న వారికి మంచి వాతావరణం, ఆరోగ్యకరమైన భోజనం 24 గం॥ వైద్యసేవలు. హోమ్‌కేర్ సర్వీస్ కలదు. ఫోన్: 87904 49799, 90103 92178 [V- 775177]

SEPTIC TANK CLEAN

■ విజయ సెప్టిక్ ట్యాంక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఇరుగుపొరుగు వారికి ఎలాంటి దుర్వాసన లేకుండా 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 93931 55552, 96765 57552 [V-1776]

Wanted

■ ప్రముఖ సంస్థ నందు మీ ఇంటి దగ్గర ఉంటూ పార్ట్/ఫుల్‌టైం పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పురుషులు కావలెను. జీతం॥ 15000+ ఇన్సెంటివ్స్. ఫ్రీ బుక్‌లెట్ కొరకు 9059509586 [G-795256]

■ KGH అనుపత్రిలోని డైట్ క్యాంటీన్‌లో వంట చేయుటకు వంట మాస్టర్, అసిస్టెంట్ మాస్టర్, కటింగ్ మాస్టర్ మరియు భోజనం సరఫరా చేయుటకు కుర్రాళ్ళు కావలెను. సంప్ర : 83747 08764 [V- 775180]

■ ఋషికొండలో పనిచేయుటకు లేడీ సెక్యూరిటీ సూపర్‌వైజర్ (ఇంటర్ or డిగ్రీ, 8hrs జనరల్ షిఫ్ట్, 16000/-rs), గార్డులు కావలెను. (8hrs, 15000/-rs). Ph : 88858 68111, 97051 56111 [V- 1790]

■ పోర్ట్, గాజువాకలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. యూనిఫామ్ ఉండదు. జీతం : 15వేలు వరకు. ఫోన్ : 97057 67888, 88858 68111 [V-1787]

■ విశాఖ ఇండస్ట్రియల్ సెక్యూరిటీ సంస్థలో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను. అర్హత : 10th (Pass or Fail), ఆకర్షణీయమైన జీతం ఇవ్వబడును. ఫోన్ : 99633 66659, 79818 23430 [V-780427]

■ తెలుగు రాష్ట్రాలలో సుప్రసిద్ధ సంస్థకు చీఫ్ మేనేజర్లు కావలెను. మార్కెటింగ్ అనుభవం కలవారికి అత్యధిక ప్రాధాన్యత. సంప్ర॥ 77029 99763. [V-2625]

■ Wanted 1.Marketing Incharges. 2.Counsellor, 3.Cashier, 4.Female Tele Callers, Salary: 9000/- to 25000/- Any Degree, Age: 22 to 40. Job Location: Vizag & Gajuwaka. Contact: 8008556073, 8008557071 [G-4101]

■ అనకాపల్లి మరియు విశాఖపట్నంలలో పనిచేయుటకు సెక్యూరిటీగార్డ్స్ కావలెను. 12 గం॥ డ్యూటీకి జీతం : 10,000/-. + PF, ESI. వయస్సు : 22-45 సం.లు, Qlf : 10th Pass/Fail. ఫోన్ : 77804 78285, 93929 96888 [V- 1786]

■ Training & 100% Job Assistance on any Software Developer. Open New Batches 3 Months Training Period. Qlf : Any Graduation. Ph : 78931 11605 [V- 2659]

తాజా వార్తల కోసం లాగాన్ అవ్వండి www.sakshi.com

■ ప్రముఖ కంపెనీకి మీ ఇంటివద్దనే ఉంటూ పార్ట్‌టైమ్ ఒక గంట చేతివ్రాత ద్వారా పోస్టల్ కవర్లపై అడ్రస్‌లు వ్రాయుటకు స్త్రీ/పు॥ కావలెను. వీక్లి పేమెంట్స్. 77024 73949 [G-795255]

■ మీ ఇంటి వద్దనే వుండి మీ మొబైల్ ద్వారా మా కంపెనీ యొక్క Message పంపుతూ వారాని 8500/- సంపాదించుకోండి. వాట్సాప్ చేయండి. 9573633520, 9059633520 [M-1190652]

■ విశాఖపట్నంలో ప్రముఖ ఇంటర్నెట్ సంస్థ నందు పనిచేయుటకు ఫీల్డ్ వర్కర్స్ కావలెను. (Male) ఎలాంటి విద్యార్హత అవసరం లేదు. సంప్ర॥ 8341024265, 9550001328 [G-795418]

■ URGENT REQUIREMENT AT GUDUR for Manufacturing Company. Drivers-05, Fitters-12, Welder-12 and Business Development Associate-10 (Any Graduate). Please Mail us at : job.gdrp@gmail.com [N-1226002]

■ అనకాపల్లి, విశాఖ, జిల్లాలలో మండల, మరియు గ్రామాలలో డోర్ టు డోర్ పాంప్లేట్స్ పంచి పెట్టుటకు స్త్రీ & పురుషులు కావలెను. ✆ : 73308 29326 [R-1234169]

■ హరేకృష్ణ హోంకేర్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్ / నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం. జీతం: 16K-18K. విజయవాడ. Ph: 9640528899, 9640648899 [HA-1117]

■ శ్రీ పాండురంగ మెగా ఐస్ క్రీమ్ పార్లర్ (జ్యూస్ షాపు)లో ప॥గో॥ పాలకొల్లుటౌన్ లో పనిచేయుటకు హెల్పర్స్ యువకులు కావలెను. (ఫ్యామిలీ అయినా వసతి కలదు) జీతం+వసతి+భోజనం+ టిఫిన్+టీ ఫ్రీ, ఫోన్ 9348821378 [H-796746]

www.sakshi.com

గమనిక

సాక్షి తెలుగు దినపత్రికలో రోజూ ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలు చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సాక్షి క్లాసిఫైడ్స్ లలితానగర్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం - 16.

అనకాపల్లి	: 9010546644
యలమంచిలి	: 9951602901
చోడవరం	: 9010210265
నర్సీపట్నం	: 9010234557
పాడేరు	: 9010973030

విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా
నాలుగు లైన్లు రూ.475/-
అదనపు లైను రూ.100/-
+ 5% జి.ఎస్.టి. అదనం